ISSN: 2349-7408
Volume VII, Issue I(I), January 2020

# International Journal of Multidisciplinary Advanced Research Trends

International Journal of Multidisciplinary Advanced Research Trends

# CONTENTS

Volume VII Issue 1(1) January 2020


| S. No | | Page No |
|---|---|---|
| 1. | TEACHER'S AWARENESS TOWARDS USE OF INFORMATION AND COMMUNICATION TECHNOLOGY INTEACHING LEARNING PROCESS AT SECONDARY SCHOOL LEVEL<br>**Maheswararao Sureddi, Dr. A. Amruthavalli Devi** | 1 |
| 2. | THE PHILOSOPHY OF WOMEN EMPOWERMENT<br>**Dr. B.P.S. Kalyani** | 9 |
| 3. | NATIONAL PHILOSOPHY OF JAWAHARLAL NEHRU<br>**Yedla Adiraju** | 14 |
| 4. | **विवाहसंस्कारमुहूर्त्तः**<br>**निखिल् . सि** | 19 |
| 5. | GOVERNMENT AND THE ADMINISTRATION<br>**Rajesh Arji** | 24 |
| 6. | ।।प्रश्नभागस्य सामान्यपरिचयः।।<br>राजकमल् .के | 29 |
| 7. | **भुजबलनिबन्धस्य वैशिष्ट्यम्**<br>**वि.शिवप्रसाद्** | 36 |
| 8. | SKILL DEVELOPMENT – A STRIDE TO EMPOWER RURAL WOMEN<br>**Dr. T. Sambasiva Rao** | 39 |
| 9. | COMPARISON OF RURAL AND URBAN AREA HIGH SCHOOL STUDENTS IN THE SELECTED PHYSICAL VARIABLES IN VISAKHAPATNAM DISTRICT OF ANDHRA PRADESH<br>**Dr. D. Rama Raju** | 43 |
| 10. | WOMEN MICRO ENTERPRISES: A CASE STUDY OF EAST GODAVARI AND WEST GODAVARI DISTRICTS OF ANDHRA PRADESH<br>**Dr. Kamidi Srinivasa Rao, Dr. Ch. Appa Rao** | 48 |
| 11. | A STUDY ON THE MID-DAY MEAL SCHEME (MDM) AND ITS IMPACT ON ACADEMIC PERFORMANCE OF PRIMARY LEVEL STUDENTS IN VISAKHAPTANM<br>**K. Anil Kumar** | 59 |
| 12. | EMPOWERMENT OF SCHEDULED TRIBES THROUGH DEVELOPMENT PROGRAMMES IN VIZIANAGARAM DISTRICT ANDHRA PRADESH<br>**Ramanayya Kondru, Dr. V. Venkateswarlu** | 65 |

International Journal of Multidisciplinary Advanced Research Trends(IJMART)
A Peer Reviewed (Referred) International Jounral
http://ijmart.in/
Email: editor.ijmart@gmail.com
ISSN : 2349-7408

Vol. VII, Issue 1(1)
(JANUARY - 2020)

RESEARCH ARTICLE

INTERNATIONAL STANDARD SERIAL NUMBER INDIA

# ఆదివాసి సమాజాల సంస్కృతి పరివర్తన - ఎదుర్కొంటున్న సవాళ్లు

**పగిడిపల్లి వెంకటేశ్వర్లు**
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, తెలుగు విభాగం
ఎస్.ఆర్ & బి.జి.యన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖమ్మం.



PAGIDIPALLI VENKAESWARLU

## ఉపోద్ఘాతం :

(From Secondary Sources)

ఇంగ్లీషులో 'Tribe' అనే పదమునకు సమానార్థకంగా 'తెగ' అని వాడుతున్నం. తెగ అంటే ఒకే భాష మాట్లాడుతూ, ఒకే రకమైన సంస్కృతి, సంప్రదాయాలను కల్గి, ఒక రకమైన ఆహారపు అలవాట్లు, జీవన విధానం కల్గి, చిన్న చిన్న గుంపులుగా, సమూహాలుగా బ్రతికే జనాభాను తెగ అంటారు. బ్రిటిషు వారు పాలనా సౌలభ్యం కోసం, అటవీ కొండల ప్రాంతాలను షెడ్యూల్డ్‌గా విభజించారు. ఆ షెడ్యూల్డు ప్రాంతాల తెగలను 'Scheduled Tribe (ST)' అని పిలిచారు. ఈ తెగ ప్రజలు మిగతా ప్రజలకు భాష, వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు, సంప్రదాయాలు, పండుగలు, పబ్బాలు, వివాహాలు, వేడుకలు మొదలైన విషయాలలో భిన్నత్వాన్ని ప్రదర్శిస్తారు. ఈ తెగలు అటవీ, కొండ ప్రాంతాలలో నివాసం వల్ల నాగరిక సమాజాలకు దూరంగా ఉన్నారు. అటవీ సంపదను ఆహారంగా ఉపయోగించుకోవడం, ఆదిమ వ్యవసాయ విధానం, తీర ప్రాంత ప్రజలు చేపలను పట్టడం వృత్తిగా బ్రతకటం, నాగరిక సమాజాల నుండి వేరవడం వల్ల విద్యకు దూరం కావడం వల్ల, అనాగరికులుగా మిగిలిపోయారు.

మహాత్మాగాంధీ తెగలను గిరిజనులు అని స్వాతంత్ర్యోద్యమ కాలంలో పిలిచారు. గిరిజనులనే పేరే దశాబ్దాలుగా వాడుకలో ఉంది. గిరిజన ప్రజలలో విద్యనందుకున్న వారు తమ మూలాలను అధ్యయనం చేసి, తమ అస్తిత్వ పోరాటాలను నిర్మించుకునే క్రమంలో ఆదివాసీ, వనవాసి, వన్యజాతి, పహారి, ఆదిమజాతి, జనజాతి, అనుశృతి జాతి అని పిలుచుకుంటున్నారు.

International Journal of Multidisciplinary Advanced Research Trends(IJMART)
A Peer Reviewed (Referred) International Jounral
http://ijmart.in/
Email: editor.ijmart@gmail.com
ISSN : 2349-7408
Vol. VII, Issue 1(1)
(JANUARY - 2020)

**లోకూర్ కమిటి నిర్వచనం :** తెగల అధ్యయనం కొరకు 1965లో ఏర్పాటు చేయబడిన లోకూర్ కమిటి షెడ్యూల్డు తెగలను ఈ క్రింది లక్షణాలు కలిగినవారిని తెగలుగా నిర్వచించారు.

1. ఆదిమ సంప్రదాయాలు
2. సంస్కృతి భిన్నత్వం
3. నాగరిక ప్రజలలో కలవటానికి జంకు, భయం, సంకోచం కలిగి ఉండటం
4. భౌగోళిక ఒంటరితనం
5. వెనుకబాటుతనం

**రాజ్యాంగ రక్షణలు :** (From Secondary Sources) దేశానికి స్వతంత్రం వచ్చే క్రమంలో రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసుకొని, రాజ్యాంగానికి రూపొందించుకునేటప్పుడు నాగరిక సమాజాల నుండి, ఎలాంటి మోసము, అన్యాయం జరుగకుండా రాజ్యాంగంలో –

- అధికరణ 244 : షెడ్యూల్డు మరియు ఆదివాసి ప్రాంతాల పరిపాలన.
- అధికరణం 244ఎ : అస్సాంలో గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించుట.
- అధికరణం 330 : షెడ్యూల్డు కులాలు, తెగలకు లోక్‌సభలో రిజర్వేషన్.
- అధికరణం 322 : రాష్ట్ర శాసనసభలలో షెడ్యూల్డు తెగలు, కులాలకు రిజర్వేషన్.
- అధికరణం 335 : షెడ్యూల్డు కులాలు, తెగలకు ఉద్యోగాలలో రిజర్వేషన్.
- అధికరణం 338ఎ : షెడ్యూల్డు తెగల జాతీయ కమీషన్ ఏర్పాటు చేయడం.
- అధికరణం 342 : షెడ్యూల్డు తెగలను నోటిఫై చేసే అధికారం రాష్ట్రపతికి దఖలు పరచడం.
- అధికరణం 366 (25) : రాజ్యాంగములోని 342వ అధికరణం క్రింద షెడ్యూల్డు తెగలుగా గుర్తించబడిన తెగలను ట్రైబల్ కమ్యూనిటీస్ లేక ఆయా తెగలు కమ్యూనిటిలలోని విభాగము లేక గ్రూపులుగా గుర్తించడం జరుగుతుంది.
- షెడ్యూల్డు ప్రాంతములు. షెడ్యూల్డు తెగల నియంత్రణ మరియు పరిపాలనకు సంబంధించిన అంశాలు రాజ్యాంగం **ఐదవ షెడ్యూల్‌లోను,** అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాంలలో తెగలు నివసించే ప్రాంతముల పరిపాలనకు సంబంధించిన అంశాలు అధికరణం 224(2) మరియు 275(1) లను **ఆరవ షెడ్యూల్‌లోను** చేర్చి తెగల జనాభాకు రాజ్యాంగ రక్షణ కల్పించడం జరిగింది.

**తెగల జనాభా వ్యాప్తి :** (From Secondary Sources) భారత ప్రభుత్వం ఇప్పటికి 705 ఆదివాసీ తెగలను గుర్తించింది. వీరు పంజాబ్, ఢిల్లీ (ఎన్.సి.ఆర్.), హర్యానా రాష్ట్రాలు, చండీఘర్, పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాలు మినహా అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ విస్తరించియున్నారు. 1961 జనగణన ప్రకారం 30.1 మిలయన్లు, 6.9 శాతంగా వున్న ఆదివాసి జనాభా 2011 జనగణన ప్రకారం 104.3 మిలియన్లు, 8.6 శాతంగా వున్నారు. ఈ ఐదు దశాబ్దాల కాలంలో 74.2 మిలియన్లు, 1.7 శాతం పెరుగుదలను గమనించవచ్చు. స్థూలంగా చూసినప్పుడు మధ్య భారతదేశం, ఈశాన్య భారతదేశంలో అధికంగా ఆదివాసీ జనాభా విస్తరించి వుంది. మధ్యప్రదేశ్-14.7%, మహారాష్ట్ర - 10.1%, ఒడిశా-9.2%, రాజస్థాన్-8.9%, గుజరాత్ - 8.6%, జార్ఖండ్ - 8.3%, ఛత్తీస్‌ఘడ్-7.5%, ఆంధ్రప్రదేశ్

International Journal of Multidisciplinary Advanced Research Trends(IJMART)
A Peer Reviewed (Referred) International Jounral
http://ijmart.in/
Email: editor.ijmart@gmail.com
ISSN : 2349-7408
Vol. VII, Issue 1(1)
(JANUARY - 2020)

- 5.7%, పశ్చిమబెంగాల్-5.1%, కర్ణాటక - 4.1%, అస్సాం-3.7%, మేఘాలయ - 2.5%, మిగతా రాష్ట్రాలలో - 11.6%. రాష్ట్రాలు మొత్తంగా చూసినప్పుడు మిజోరాంలో అత్యధిక తెగల జనాభా 94.43%, అత్యల్ప తెగల జనాభా ఉత్తరప్రదేశ్ - 0.57% గా, కేంద్రపాలిత ప్రాంతాలలోని అత్యధిక తెగల జనాభా లక్షద్వీప్ - 98.8%, అత్యల్పంగా డామన్ & దయూ - 6.32% గా ఉన్నారు.

రాష్ట్రాల వారీగా చూసినప్పుడు నోటిఫైడ్ తెగల సంఖ్య :ఆంధ్రప్రదేశ్ - 35, అరుణాచల్‌ప్రదేశ్ - 16, అస్సాం - 28, బీహార్ - 33, చత్తీస్‌ఘడ్ - 42, గోవా - 8, గుజరాత్ - 32, హిమాచల్‌ప్రదేశ్ - 10, జమ్ము & కాశ్మీర్ - 12, జార్ఖండ్ - 32, కర్ణాటక - 50, కేరళ - 43, మధ్యప్రదేశ్ - 46, మహారాష్ట్ర - 47, మణిపూర్ - 33, మేఘాలయ - 17, మిజోరాం - 15, నాగాలాండ్ - 05, ఒడిశా - 62, రాజస్థాన్ - 12, సిక్కిం - 04, తమిళనాడు - 36, త్రిపుర - 19, ఉత్తరాంచల్ - 05, ఉత్తరప్రదేశ్ - 15, పశ్చిమ బెంగాల్ - 40, అండమాన్ & నికోబార్ దీవులు - 06, దాద్రానగర్ హవేలి - 06, దమన్ & దయూ - 05. ఈ నోటిఫైడ్ తెగల సంఖ్యను బట్టి చూస్తే, ఒడిశా రాష్ట్రంలో అత్యధికంగా 62 తెగలు, అత్యల్పంగా సిక్కింలో 04 తెగులు ఉన్నవి.

**ప్రొఫెసర్ వర్జినియస్ జాజా కమిటి (2013) :** ఆరు దశాబ్దాల స్వతంత్ర్య భారతదేశంలో ఆదివాసీల అభివృద్ధి ఆశించిన స్థాయిలో మార్పు సంభవించకపోవడంచే 2013వ సం॥ కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి కార్యాలయం ఒక ఉన్నత స్థాయి కమిటిని నియమించింది. ప్రొఫెసర్ వర్జినియస్ జాజాను చైర్మన్‌గా నియమించింది. జాజా కమిటి ఐదు అంశాలపై అధ్యయనం చేసింది.

1. జీవనోపాధి మరియు ఉద్యోగం
2. విద్య
3. ఆరోగ్యం
4. అసంకల్పిత విస్థాపన
5. చట్టపరమైన, రాజ్యాంగపరమైన అంశాలు

ఈ ఐదు అంశాలలో మొదటి మూడు వలసానంతర అభివృద్ధి ప్రణాళిక. జాజా కమిటి సామాజిక, ఆర్థికాంశాల ఆధారంగా ఈ క్రింది అంశాలను క్రోడీకరించింది.

1. భౌగోళిక మరియు జనాభా విస్తరణ అంశాలు
2. తెగలు : చట్టపరమైన మరియు పాలనాపరమైన అంశాలు
3. జీవనోపాధి మరియు ఉద్యోగం
4. విద్య
5. ఆరోగ్యం
6. భూ పరాయికరణ, బలవంతమైన వలస
7. చట్టపరమైన మరియు రాజ్యాంగపరమైన అంశాలు
8. ప్రజా వస్తువులు మరియు సేవలు

ఈ అంశాల ఆధారంగా సూచనలు చేయడం జరిగింది.

**శుక్లా కమిటి :** గత మూడు దశాబ్దాలుగా ఈశాన్య ప్రాంతాల నుంచి ఉన్నతవిద్య, ఉపాధి అవకాశాల కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు పెద్ద ఎత్తున ప్రజలు వలస పోతున్నారు. ఈశాన్య ప్రాంతాల నుంచి 1980వ దశకం వరకు విద్యార్థులే ఎక్కువగా ఉన్నత విద్య కోసం ఢిల్లీ తదితర ప్రాంతాలకు వలస వెళ్ళేవారు. ఉన్నత విద్య పూర్తి చేసుకున్న తరువాత, వాళ్ళ స్వస్థలాలకు వెళ్ళి


Rp

స్థిరపడిపోయేవారు. ఆ తరువాత ఉద్యోగార్థులు తమకు మంచి అవకాశాలు దొరికితే దేశంలో ఎక్కడైనా స్థిరపడిపోయేందుకు సిద్ధమయ్యేవారు. సాంకేతిక పరిజ్ఞానం, సమాచార విప్లవం ప్రారంభమైన తర్వాత ఈ అంశం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. అనేకమంది యువకుల వలసలు ఇతర రంగాలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఎయిర్ హోస్టెసెస్, ఫ్రంట్ డెస్క్ అసిస్టెంట్స్, సేల్స్ పర్సన్స్ వంటి ఉద్యోగాలతో పాటు హోటళ్లు, మసాజ్ సెంటర్లలో కూడా అవకాశాలు పెరిగాయి. దీంతో ఒకప్పుడు ఢిల్లీ, బెంగుళూరు, పూణే, చెన్నై, కోల్కత్తా, ముంబై వంటి మహా నగరాలకే కాక, చిన్న నగరాలకు, పట్టణాలకు కూడా వలసలు పెరిగాయి. అంతేగాకుండా దక్షిణ భారతదేశంలోని తేయాకు తదితర తోటల్లోనూ, దేశంలోని వివిధ ప్రాంతాలల్లో కొనసాగుతున్న భవన నిర్మాణ కార్యకలాపాలలో కూడా ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన కార్మికులు కనిపిస్తున్నారు. భారీ పరిమాణం కలిగిన భారతదేశంలో ఈశాన్యం నుండి వలస వచ్చిన వారి సంఖ్య గణనీయంగా కనిపించికపోవచ్చు. అయినప్పటికి ఈ వలస స్థాయి వేగాలను గమనిస్తే ఇలాంటి ఆటుపోట్లు ప్రాంతీయంగా తీవ్రమైన విపరిణామాలను కలిగిస్తాయి. ఈ ప్రాంతంలో నాలుగు లోటుపాట్లు కనిపిస్తున్నాయని శుక్లా కమిటి నివేదించింది.

1. ప్రాథమిక అవసరాలు పెరుగుతుండడం.

2. మౌళిక సదుపాయాల లోటు.

3. వనరుల లేమి.

4. దేశం సరిహద్దులో ఉన్న ప్రాంతాలు, ఈ ప్రాంతాలలో పొరుగు దేశాలతో గల సంబంధాలపై కూడా తీవ్ర ప్రభావం కలిగిస్తాయని శుక్లా కమిటి సంక్షిప్తంగా పేర్కొంది.

## ఎదుర్కొంటున్న సవాళ్ళు :

1. ఆదివాసీ తెగలు ఎక్కువ మొత్తంగా సంచార జీవితం వల్ల స్థిరమైన నివాసాలు లేకపోవడంతో వారి పిల్లలు ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారు.

2. ఆదిమ వ్యవసాయ పద్ధతుల వల్ల అతి తక్కువ వ్యవసాయ ఉత్పత్తితో పేదరికాన్ని అనుభవిస్తున్నారు.

3. తక్కువ పంటల సాంద్రత.

4. వ్యవసాయ విస్తీర్ణం పెరగకపోవడం.

5. వ్యవసాయ విప్లవం ఫలాలు అందకపోవడం.

6. విస్థావన వ్యవసాయం వల్ల ప్రభుత్వాలు రుణ సదుపాయాలు కల్పించకపోవడం.

7. ఆధునిక వ్యవసాయ పద్ధతులు అందుబాటులో లేకపోవడం.

8. గోడౌన్లు, వేర్‌హౌస్‌లు, శీతల గిడ్డంగుల కొరత.

9. ఆధునిక మార్కెట్ కొరత.

10. విద్యుత్ వినియోగం అందుబాటులో లేకపోవడం.

11. పారిశ్రామికంగా ఉపయోగపడే ఇనుము, అల్యూమినియం, రాగి, జింక్, టిన్, లెడ్, నికెల్‌లాంటి ఖనిజాలు స్థానికంగా లభ్యం కాకపోవడం, మైకా, సల్ఫర్‌లాంటి పదార్థాలు లభ్యం కాకపోవడం.

12. మంచి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి లేకపోవడం. ఎక్కువశాతం సల్ఫర్ ఉంటుంది. ఇది పారిశ్రామికంగా అంతగా ఉపయోగపడదు.

13. ఉన్నత విద్య, అలాగే వృత్తి నైపుణ్య విద్య (పాలిటెక్నిక్) కళాశాలలు లేకపోవడం, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్ లాంటి కోర్సులు చాలా తక్కువగా అందుబాటులో ఉండడం.

14. ఉపాధ్యాయ ట్రైనింగ్ అందుబాటులో లేకపోవడంతో పాటు, మౌలిక వసతుల లోపం కారణంగా విద్యా వ్యవస్థలో లోపాలు ఉన్నాయి.

15. అటవీ, కొండ ప్రాంతాలు, లోయలు కావడం వల్ల రోడ్లు, రైల్వే రవాణా సదుపాయాలు లేకపోవడం.

16. 83 జిల్లాలలో వామపక్ష తీవ్రవాద ప్రాంతాలను గుర్తిస్తే, అందులో 42 జిల్లాలు ఆదివాసీ జిల్లాలే.

17. నక్సలైట్ల ఏరివేత (Operation Green Hunt) పేరుతో సైన్యాన్ని అడవిలో వుంచడం వల్ల సైన్యం తెగలను ఇన్‌ఫార్మర్స్ అనే నెపంతో వారిపై క్రూర చర్యలకు పాల్పడడం, మహిళలను లైంగికంగా హింసించడం.

18. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బస్తర్ జిల్లా, దంతెవాడ ప్రాంతంలో ఆదివాసీ వ్యతిరేక ఆలోచనలు కల్గిన యువకులతో ఏర్పాటు చేయబడిన కిరాయి గుండాల గుంపును 'సల్వాజుడుం' అని పేరు పెట్టారు. అనేకమంది ఆదివాసీ యువకులు 'సల్వాజుడుం' అనే కిరాయి మూకలు చేసే హింసను తట్టుకోలేక మానవీయ లక్షణాలను కోల్పోయారు.

19. పట్టణీకరణ చెందడం వల్ల వారి మాతృభాషలకు దూరం కావడం.

20. సంస్కృతీకరణ, క్రైస్తవీకరణ వల్ల వారి మూల సంస్కృతిని కోల్పోవడం.

21. నీటి ప్రాజెక్టులు, ఖనిజాల కొరకు ప్రభుత్వాలు ఆదివాసులను ఒకచోట నుండి మరొక చోటకు తరలించడం వల్ల కలిగే ఇబ్బందులు, ప్రాంతాల మార్పిడిలో సంస్కృతీ సంకరణం జరగడం.

22. పేదరికం వల్ల సరయిన పోషకాహారం లేకపోవడం, అవిద్య వల్ల శుచి, శుభ్రత తెలియపోవడంతో అనారోగ్యాల పాలు కావడం.

23. 705 తెగలలో ఎక్కువ తెగలు మాట్లాడే భాషకు లిపి లేకపోవడం వల్ల, వారి సంస్కృతిని, భావాలను, బాధలను, వేదనలను, సంవేదనలను నమోదు చేసుకోలేకపోవడం.

24. బ్రహ్మపుత్రానది పరివాహక ప్రాంతాన్ని ఈశాన్య రాష్ట్రాలకు అసలైన అస్తిత్వంగా భావించవచ్చు. ప్రపంచంలోనే అత్యంత వర్షపాతం నమోదయ్యే ఈ పరివాహక ప్రాంతం ఈశాన్య రాష్ట్రాలలోని ప్రధాన భూభాగాలను కలుపుతుంది. బ్రహ్మపుత్రానదిలోని నీటి సాంద్రత, సామర్థ్యం కన్నా అది ప్రవహించే నదిలోయ సామర్థ్యం చాలా చిన్నది. ఫలితంగా ఎక్కువ వరదలు, కొండ చరియలు విరిగిపడటం, నేల క్షయం జరగడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు.

25. పొరుగు దేశాలతో ఈశాన్య రాష్ట్రాలు సరిహద్దులు కలిగివున్నవి. చైనా అరుణాచల్‌ప్రదేశ్ తమ భూభాగమని చొచ్చుకురావడం, బంగ్లాదేశ్ నుండి అస్సాంకు శరణార్థులు రావడం, మయన్మార్ నుండి బౌద్ధ తీవ్రవాదులు రావడం.

26. అస్సాం రాష్ట్రంలో ఏర్పాటువాద ఉద్యమాలను తీవ్రస్థాయిలో ఉన్న పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, అవినీతి వంటివి వీటి ఆజ్యం పోస్తున్నాయి.

27. ప్రభుత్వాలు మారినప్పుడల్లా గిరిజన చట్టాల్లో మార్పులు రావడం, చట్టాల అమలులో అలసత్వంతో ఆదివాసీలు భూపరాయికరణ చెందడం.

## ముగింపు :

దేశం మొత్తంగా చూసినప్పుడు ఈశాన్య రాష్ట్రాల అక్షరాస్యత విషయంలో జాతీయ సగటు కన్నా కాస్త ఎక్కువగా ఉండటం గమనార్హం. జాతీయ అక్షరాస్యత సగటు 74.04% గా ఉంటే, ఈశాన్య రాష్ట్రాలలో అక్షరాస్యత 74.48% గా ఉన్నది. అయితే చాలా ఆదివాసీ భాషలకు లిపి లేకపోవడం వల్ల వారు ఆధిపత్య భాషల్లో మాత్రమే విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఉంది. వాళ్ళ భాషలకు లిపి తయారు చేసి, వారి భాషలోనే పాఠ్య పుస్తకాలు ముద్రిస్తే, వారి సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అక్షరబద్ధం చేసే అవకాశం ఉంది. సంచార తెగలకు స్థిర నివాసాలు కల్పించి, వారి పిల్లలకు విద్యను ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలది.

గిరిజనుల ఉప ప్రణాళికలో బడ్జెట్ కేటాయింపు విషయంలో అన్ని రాష్ట్రాలలో దమాషా పద్ధతిలో వాళ్ళకు రావల్సిన మొత్తం నిధులు దారి మళ్ళకుండా వారి అభివృద్ధి కొరకే వినియోగించాలి. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లో పొందుపర్చిన గణాంకాల ప్రకారం చూస్తే, ఎన్ఎల్‌సిపిఆర్‌లోకి మళ్లించబడ్డ నిధులు 2000 నుంచి 2010 మధ్యకాలంలో రూ. 17,213 కోట్లు ఉండగా, వీటిలోంచి 2011లో కేవలం యాభై శాతం మాత్రం విడుదల చేశారు. దీని ప్రకారం చూస్తే ఈశాన్య రాష్ట్రాలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం తగిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం లేదని అర్థమవుతుంది. 2016-17 మధ్య కాలంలో ఈశాన్య ప్రాంతంలో అత్యంత వెనుకబడిన రాష్ట్రాలైన అస్సాం, మణిపూర్‌లలో కేవలం రూ. 1630 కోట్లు వ్యయం కాగా, అందులో ప్రతి గ్రామీణ పేదవాడికి రూ. 4953 ఖర్చు పెట్టారు. అదే కాలానికి గాను కేరళలో రూ. 15,657, రెండు తెలుగు రాష్ట్రాలలో రూ. 11942 వ్యయం చేశారు. దీనిని బట్టి ఆ రాష్ట్రాలపై వివక్షను అర్థం చేసుకోవచ్చు.

ఆదివాసీ ప్రాంతాలలో వారికి లభ్యమగు సహజ వనరులను బట్టి ఆ ప్రాంతాలలోని కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచాలి. వ్యవసాయం, హార్టికల్చర్, ఉద్యానవన పంటలు, పాల ఉత్పత్తి, ఉన్ని ఉత్పత్తి, పందుల పెంపకం, కోళ్ళ పెంపకం, బాతుల పెంపకం, చేపల పెంపకం, ఆహారం, మాంస ఉత్పత్తుల ప్రాసెసింగ్, పట్టు పురుగుల పెంపకం, పుట్ట గొడుగుల పెంపకం, ఆర్గానిక్ టీ, సేంద్రీయ పంటలు, తేనె ఉత్పత్తులు, వెదురు వ్యవసాయం, మొదలైన అంశాలను ప్రోత్సహించి, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఆదివాసీలకు చేయూత నిచ్చి ప్రధాన స్రవంతిలో కలపాల్సిన అవసరం ఉంది.

## ఉపయుక్త గ్రంథాలు :

1. Statistical Profile of Scheduled Tribes in India 2013 (Ministry of Tribal Affairs)
2. Adivasi Questions - edited by Indira Munshi
3. Lokur Committee Report
4. Xaxa Committee Report
5. Shukla Committee Report
6. ఆదివాసులు చట్టాలు, అభివృద్ధి – కె. బాలగోపాల్
7. నిలువెత్తు సాక్ష్యం : అనువాదం – కమల
8. ఆదివాసీ జీవన విధ్వంసం – మైపతి అరుణ్‌కుమార్
9. ప్రజలపై యుద్ధం : విరసం ప్రచురణ 2012